ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కరీంనగర్
5 జిల్లా వార్తలు
సోమవారం 26 ఆగస్టు 2024





ఎన్‌హెచ్ 563 పక్కనే ఉన్న బావి

# మున్సిపల్ షట్టర్స్‌కు ముహూర్తమెప్పుడో?

- నిరుపయోగంగా దుకాణ సముదాయాలు
- మడిగెల కోసం చిరువ్యాపారుల ఎదురుచూపులు

కరీంనగర్ టౌన్, ఆగస్టు 25: చిరు, వీధి వ్యాపారులకు తక్కువ అద్దెలతో దుకాణాలను కేటాయించాలని నగరపాల సంస్థ ఆధ్వర్యంలో షట్టర్స్ నిర్మించారు. ఈ దుకాణాల కేటాయింపు జరిగితే వ్యాపారులకు మేలు జరగడంతో పాటు నగరపాలక సంస్థకు అద్దె రూపంలో ఆదాయం వచ్చేది. 24 గంటలపాటు రద్దీగా ఉండే జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి మూడు వైపులా, శాతవాహన యూనివర్సిటీ రోడ్డులోని వెటర్నరీ కళాశాల సమీపంలో 155 షట్టర్స్ నిర్మించారు. ఒక్కో దుకాణానికి నెలకు మూడు వేల నుంచి నాలుగు వేల వరకు అద్దె వచ్చినా ఐదు లక్షల రూపాయల మేరకు ఆదాయం నగరపాలక సంస్థకు సమకూరుతుంది.

**● స్థానికులకు ప్రాధాన్యమివ్వాలన్న న్యాయస్థానం**

చిరు వ్యాపారులు, వీధి నుంచి దరఖాస్తులు స్వీకరించి బహిరంగ టెండర్ల ద్వారా దుకాణాలను కేటాయిస్తామని నగరపాలక ప్రకటించడంతో అనేక మంది దరఖాస్తు చేసుకున్నారు. నామమాత్రపు అద్దెతో తమకే దుకాణాలను కేటాయించాలని స్థానికులు కోర్టును ఆశ్రయించడంతో టెండర్ ప్రక్రియను నిలిపివేశారు. కోర్టు స్థానికులకు ప్రాధాన్యమివ్వాలని, వీటిపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి స్థానిక వీధి వ్యాపారులకు కేటాయించిన తర్వాత మిగిలిన వాటికి టెండర్ ద్వారా దుకాణాలను అప్పగించాలని కోర్టు సూచించింది. తిరిగి దుకాణాలకు టెండర్లు నిర్వహించడం లేదని, దుకాణాలు దొరకక రోడ్డుపైనే వ్యాపారం చేసుకొని అనేక ఇబ్బందులు పడుతున్నామని వీధివ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థకు వచ్చే ఆదాయానికి గండి పడుతుండగా, నిరుపయోగంగా దుకాణాలను వదిలిపెట్టడంతో అవి దెబ్బతినే అవకాశాలున్నాయి. దుకాణాలను ఉపయోగంలోకి తెస్తే చిరు, వీధి వ్యాపారులకు జీవనోపాధి లభిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. స్థలం లేకపోవడంతో ఫుట్‌పాత్, రోడ్లను ఆక్రమించుకొని వీధి వ్యాపారులు, కూరగా యల వ్యాపారులు వ్యాపారం చేసుకుం టుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా కమిషనర్ మున్సిపల్ వాణిజ్య సముదాయాల కేటాయింపు విష యంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దుకాణాలను కేటా యిం చాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు.

**● బల్దియా ఆదాయానికి గండి**

ఏడాదికి 50 లక్షల నుంచి 60 లక్షల మేరకు అద్దె రూపంలో అదనపు ఆదాయం వచ్చే అవకాశముంది. వీటిని కేటాయించేందుకు స్థానిక వీధి, చిరు వ్యాపారుల నుంచి దరఖాస్తులు తీసుకొని పారదర్శకంగా కేటాయించాల్సిన అధికారులు రాజకీయ ఒత్తిళ్లు, ఇతరత్రా కారణాలతో స్థానికేతరులకు, చిరు వ్యాపారులకు కాకుండా బినామీ వ్యాపారులకు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు మార్లు నగరపాలక సంస్థ ఎదుట ధర్నా చేసి స్థానికులకే దుకాణాలను కేటాయించాలని కోరారు.



జిల్లా ఆసుపత్రి సమీపంలో నిర్మించిన దుకాణాల సముదాయం

# ఎన్నాళ్లీ నిరీక్షణ

- ఎన్‌హెచ్-563 భూ సర్వే పూర్తయి పనులు ప్రారంభం
- ఇప్పటికీ పూర్తి స్థాయిలో అందని పరిహారం
- రోడ్డు మధ్యలో బావులు
- ప్రత్యామ్నాయం చూపించాలంటున్న ప్రజలు

కరీంనగర్ రూరల్, ఆగస్టు 25: జగిత్యాల-వరంగల్ జాతీయ రహ దారి (ఎన్‌హెచ్ 563) నిర్మాణం పను లు గ్రామస్థులకు కొత్త చిక్కులను తెచ్చిపెడుతున్నాయి. కరీంనగర్ మండ లంలోని పలు గ్రామాలను కలుపుతూ చేపట్టిన ఎన్‌హెచ్ 563 రహదారి నిర్మా ణం కోసం భూసేకరణ పూర్తి చేసినప్పటికీ భూములు కోల్పోయిన బాధితులందరికీ పరిహారం అందలేదు. వ్యవసాయం చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే చాలా మంది రైతుల భూములు కోల్పోతున్నారు. రోడ్డు మధ్యలో ఉన్న గ్రామపంచాయతీ బావులు, వ్యవసాయ బావులను పూడ్చి వేయాల్సి వస్తోంది. ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే బావులను పూడ్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**● రెండు సంవత్సరాల క్రితం ప్రారంభం**

రెండు సంవత్సరాల కిందట ఎన్‌హెచ్ 563 రహదారి కోసం కరీంనగర్ మండలంలో నగునూర్, జూబ్లీనగర్, ఎలబోతారం, ఇరుకుల్ల, దుర్శేడ్ శివారు నుంచి భూసేకరణ చేశారు. దుర్శేడ్, ఇరుకల్ల గ్రామాల్లో పనులు జోరుగా సాగుతున్నాయి. రైతులకు మాత్రం నష్ట పరిహారం అందించలేదు. దీంతో రైతులు నష్ట పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. కరీంనగర్ మండలం దుర్శేడ్ గ్రామపంచాయతీ తాగు నీటి అవసరాలను తీర్చే రెండు బావులు ఈ రహదారిలో పోతున్నాయి. గ్రామంలో ఉన్న మూడు ట్యాంకులకు ఈ బావుల ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నారు. పిల్లర్ల కిందనే ఒక్క బావి ఉండగా సమీపంలోని మరో బావి పైప్‌లైన్ ధ్వంసం అవుతోంది. ఈరెండు బావులకు 42లక్షల రూపాయలు నష్ట పరిహారం రావలసి ఉండగా ఇంకా అందించలేదు. దీంతో రహదారి పనుల్లో పూర్తిగా బావులు పూడుకుపోతే తర్వాత పరిస్థితి ఏంటని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నష్టపరిహారం డబ్బులను రహదారి పనులు పూర్తి కాక ముందే అందిస్తే మరోచోట బావులను నిర్మించుకుని నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. పరిహారం చెల్లించిన తరువాతే గ్రామ పంచాయతీల బావుల వద్ద పనులు చేపట్టాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లేకుంటే ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి మరో చోట బావులను నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సబందిత అధికారులు, ప్రభుత్వం నష్ట పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని భూ నిర్వాసితులు కోరుతున్నారు.



దుర్శేడ్ గ్రామ శివారులో నిర్మిస్తున్న ఎన్‌హెచ్ 563 రహదారి

# ఉత్కంఠగా జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు

కరీంనగర్, ఆగస్టు 25: జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. వెలిచాల క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన ఈ పోటీలను అసోసియేషన్ జిల్లా చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైక్లింగ్‌ను నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలన్నారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు ఈ పోటీలకు హాజరవడం ఆనందించతగ్గ విషయమన్నారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో సైక్లింగ్ పోటీలు నిర్వహించి, విజేతలుగా నిలిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడంతోపాటు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ వి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా బాధ్యులు ఇనుగుర్తి రమేశ్, అరవింద్‌బాబు, అన్వేష్ పాల్గొన్నారు.

**● రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు..**

అండర్-14 విభాగంలో వి గౌతమ్, ఎం నాగసాయి, వి నేహార్, కె అనిరుధ్, పి శ్రేష్, బి అక్షయ్, అండర్-18 విభాగంలో వి హృతికేష్, బి నిషద్, జె సంజన్‌ఆదిత్య, అండర్-16 విభాగంలో ఎస్‌ఆర్ లిఖిల్, అనిష్ ఎంపికాయ్యారు. 23 సంవత్సరాలుపైన వి వేణుగోపాల్, రేహాన్, కోటేశ్వర్‌రావు, అఖిల్, సి అశోక్‌కుమార్ ఎంపికయ్యారు.



సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి



# నేడు స్మార్త, రేపు వైష్ణవ కృష్ణాష్టమి

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 25: శ్రీ కృష్ణుడి జన్మదినాన్ని కృష్ణాష్టమిగా నిర్వహిస్తారు. శైవ సాంప్రదాయపరులు కృష్ణుడు జన్మించిన అష్టమి తిథి ప్రకారం సోమవారం, విష్ణు సాంప్రదాయపరులు రోహిణీ నక్షత్రంతో కూడిన అష్టమి తిథి ప్రకారం మంగళవారం జరుపుకోను న్నారు.

**● పండుగను ఇలా జరుపుకోవాలి..**

ఇంటిలో కృష్ణుడి పాద ముద్రలను వేసుకోవాలి. పంచామృతాలు, విష్ణు సంబంధ స్తోత్రాలతో అభిషేక, అర్చనలు చేయాలి. ఉపవాసం పాటించాలి. కృష్ణుడిగి ఊరేగించి, ఊయలలో వేసి పాటలు, పద్యాలు, స్తోత్రాలు చదువుతూ పూజించాలి. పాలు, వెన్న, పండ్లు, అటుకులు నైవేద్యంగా సమర్పించి ఉట్టి వేడుకలను నిర్వహించాలి.

**● ఆలయాల ముస్తాబు...**

సోమ, మంగళ వారాల్లో జరిగే శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. సాయినగర్ మురళీకృష్ణ మందిరం, అశోక్‌నగర్ మళయాళ సద్గురు గీతామందిరంతో పాటు నగరంలోని అన్ని ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. అభిషేక, అర్చనలతోపాటు వేషధారణలు, నైవేద్య సమర్పణలు, భజనలు, జాగరణలు, ప్రత్యేక పూ జలు నిర్వహించనున్నారు.



ముస్తాబైన సాయినగర్ మురళీకృష్ణ మందిరం

# రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి..

**● యోగా సంఘం అధ్యక్షుడు రవీందర్‌సింగ్**

కరీంనగర్ స్పోర్ట్స్, ఆగస్టు 25: రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించాలని యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి పోటీలు ఆదివారం ముగిశాయి. సాయంత్రం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవానికి రవీందర్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో జాతీయస్థాయి పోటీలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని, జాతీయ పోటీ నిర్వహణ బాధ్యతలను కరీంనగర్‌కు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంఘాన్ని కోరారు. యోగాను ప్రతి ఒక్కరూ దిన చర్య లో భాగంగా సాధన చేసుకోవా లన్నారు. సంఘం ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ మాట్లా డుతూ అందరి సహకారంతో జిల్లాస్థాయి పోటీలు ప్రశాంతంగా ముగిసాయన్నారు. వివిధ వయస్సుల విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటిన 50 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వారు ఈనెల 31 నుంచి సరూర్‌నగర్‌లో నిర్వహించ నున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్దారెడ్డి, యోగా కోచ్‌లు వావిలాల కిష్టయ్య, రామకృష్ణ, మల్లేశ్వరి, స్వరూప, చారి, ఆనంద్‌కిషోర్ పాల్గొన్నారు.



జిల్లాస్థాయి యోగాపోటీల బాలికల విజేతలతో అతిథులు

## జిల్లాలో మోస్తరు వర్షం

కరీంనగర్ టౌన్, ఆగస్టు 25: జిల్లాలో ఆది వారం మోస్తరు వర్షం కురిసింది. తిమ్మాపూర్ మండలం నస్తులాపూర్‌లో అత్యధికంగా 43.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మానకొండూర్ మండలం ఈదులగట్టెపల్లిలో 38.3, జమ్మికుంట మండలం తనుగులలో 26.8, గన్నేరువరం మండలం కాసింపేటలో 26.5, మానకొండూర్ మండలం పోచంపల్లిలో 25.5, గంగిపల్లిలో 23.8, గట్టుదుద్దెనపల్లిలో 17.8, కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ 17 మిల్లీమీటర్ల వర్షం కురి సింది. వీణవంకలో 14.3, జమ్మికుంటలో 14, చొప్పదండి మండలం వెదురుగట్టులో 13.3, కొత్తపల్లి మండలం చింతకుంటలో 13, తిమ్మాపూర్ మండలం రేణికుంటలో 10.5, శంకరపట్నం మండలం కొత్తగట్టులో 10.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# మేయర్ అమెరికా టూర్‌పై వివాదం

- ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాలంటూ డిప్యూటీ మేయర్ వినతి
- తాజా పరిణామాలతో ఆచితూచి వ్యవహరిస్తున్న అధికారులు
- కలెక్టర్ నిర్ణయమే కీలకం

కరీంనగర్ టౌన్, ఆగస్టు 25: మేయర్ యాదగిరి సునీల్‌రావు వ్యక్తిగత పనులపై అమెరికా పర్యట న రాజకీయ దుమారాన్ని లేపింది. వ్యక్తిగత అవసరాలపై 15 రోజులు అమెరికాకు వెళ్లిన మే యర్ సునీల్‌రావు డిప్యూటీ మేయర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించి వెళితే బాగుండేదని, తమతో నోటిమాటకైనా పర్యటనకు వెళ్తున్నట్లు చెప్పలేదని కార్పొరేటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వినా యక చవితి ఏర్పాట్లు, ఇతర అత్యవసర సమ స్యలపై ఎవరితో చర్చించాలని వారు ప్రశ్నిస్తు న్నారు. 15 రోజులు ప్రజలకు అందుబాటులో లే కుండా ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలనే నిబంధనలు మున్సిపల్ చట్టంలో ఉన్నాయని, మేయర్ అను మతి తీసుకోకుండా వెళ్లడం ఏమిటని అంటున్నా రు. ఇది నిబంధనలను ఉల్లంఘించడమేనని విమ ర్శిస్తున్నారు. ఆదివారం మేయర్ సునీల్‌రావు కు టుంబసమేతంగా అమెరికాకు వెళ్తున్న సందర్భంగా రెండు వారాలపాటు అందుబాటులో ఉండడం లేదని, ఫోన్‌లోగాని, వాట్సాప్‌లోగాని అందుబాటు లో ఉంటానని మెస్సేజ్‌లు పెట్టారు. 15 రోజుల్లోనే మేయర్‌గా తిరిగి వస్తారని ఆయన వర్గీయులు తెలుపుతున్నారు.

**● అనుమతి తీసుకోకుండా వెళ్లారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ ఫిర్యాదు**

ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోకుండా 15 రోజులపాటు విదేశాలకు వెళ్లిన మేయర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్, ఆమె భర్త చంద్రశేఖర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 33 రోజుల పాటు అమెరికాకు వెళుతున్న మేయర్ సునీల్‌రావు తనకు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించలేదని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ అసంతృప్తితో ఉన్నారు. తెలంగాణ మున్సిపల్ చట్టం 2019లోని సెక్షన్ 34(2)లో ఉన్న విధంగా మేయర్ 15 రోజులు అందుబాటులో లేనిపక్షంలో డిప్యూటీ మేయర్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్ప గించాలని, దీని ప్రకారం తనకు ఇన్‌చార్జి బాధ్యత లు అప్పగించాలని కోరుతూ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈనెల 23 నుంచి సెప్టెం బరు 25 వరకు అమెరికా పర్యటనలో ఉంటారని, అందుకు సంబంధించిన విమాన టికెట్లు, మున్సి పల్ చట్టం-2019 జిరాక్స్ ప్రతిని ఆమె కలెక్టర్‌కు అందజేశారు. 2025 జనవరి 29తో ప్రస్తుత పాలక వర్గ పదవీ కాలం ముగియనున్న తరుణంలో కొద్ది రోజులైనా ఇన్‌చార్జి మేయర్‌గా ఆమెకు అవకాశం దక్కేదని, బీసీ నాయకురాలు కావడం వల్లనే ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించలేదని బీసీ నేతలు మేయర్ తీరును ఖండిస్తున్నారు.

మేయర్ 14 రోజులు అందుబాటులో లేకుంటే డిప్యూటీ మేయర్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించా లని, నెలరోజులు సెలవుపై వెళ్లినా బాధ్యతలను అప్పగించడం లేదని, ఇది బీసీలను అవమానిం చడమేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు విమర్శించారు. ఈ పరిణామాలపై మేయర్ ఎలాంటి ప్రకటన చేయ డం లేదు. కార్పొరేటర్ భర్త, డిప్యూటీ మేయర్ ఇ చ్చిన వినతిపత్రాలతో కలెక్టర్ చట్టంలోని నిబంధ నలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని, కలెక్టర్ నిర్ణయమే కీలకమని కొందరు చెబుతు న్నారు. 14 రోజుల వరకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం లేనందున ఆ తర్వాతే ఏమైనా నిర్ణయం తీసుకుంటారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పెద్దగుట్టపై ఘనంగా వరదపాశం


వరద పాశం నిర్వహిస్తున్న వేదపండితులు

బీర్‌పూర్, ఆగస్టు 25: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆల య సమీపంలోని పెద్దగుట్టపైన ఆదివారం వరద పాశం కార్యక్రమాన్ని అత్యం త వైభవంగా నిర్వహించారు. పెద్దగుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో స్వామి వారికి ప్రత్యేక పూజ లు, అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగం గా ఆదివారం బీర్‌పూర్ గ్రామంలోని నాయకులు, రైతులు, అర్చకులు ఆయా గ్రామాల ప్రజలు గ్రామ శివారులోని పెద్దగుట్ట వద్దకు కాలినడకతో చేరుకొ ని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేకమైన వేద మంత్రోచ్ఛారణలతో ఆయా రకాల తీపి, పిండి పదార్థలతో తయారు చేసిన పాశాన్ని పెద్దగుట్టపై పోసి వర్షాలు ఎక్కుగా కురిసి వరదలు పారేలా చూడు స్వామి అంటూ మొక్కులు చెల్లించు కున్నారు. వరదపాశం నిర్వహణకు, అన్న దానం కార్యక్రమాలకు పలువురు దాతలు తమ వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్ద సంతోష్, మధుకుమార్, చిన్న సంతోష్ కుమార్, ఆయా గ్రామాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం మీద పడి వ్యక్తి మృతి


బైక్ మీద పడి మృతి చెందిన గంగాధర్

కథలాపూర్, ఆగస్టు 25 : మండలంలోని గంభీర్‌పూర్‌కు చెందిన గండి గంగాధర్ (50) అనే వ్యక్తిపై ద్విచక్రవాహనం మీదపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సై నవీన్, గ్రామస్థుల కథనం ప్రకారం గంగాధర్ శుక్రవారం రాత్రి దుకాణానికి వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి వెళ్లాడు. ఎంతకూ ఇంటికి తిరిగి రాకపోవడంతో ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. గ్రామ శివారుల్లో శనివారం వెతకగా బైక్ మీదపడి మృతిచెంది ఉన్నాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.

## అంజన్న సేవలో రైల్వే ఏజీఎం


కొండగట్టులో ఏజీఎంకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

మల్యాల, ఆగస్టు 25: దక్షిణమధ్య రైల్వే ఏజీఎం ధనుంజయ్ ఆదివా రం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఏజీఎం కుటుంబసభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఈవో రామకృష్ణరావు శేషవస్త్రాలతో సత్కరించగా అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆల య పర్యవేక్షకులు గుండి హరిహరనాథ్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటా జ్వర సర్వే

● డెంగ్యూపై వైద్యశాఖ అప్రమత్తం


ఉల్లంపల్లిలో జ్వర సర్వే నిర్వహిస్తున్న వైద్య శాఖ సిబ్బంది

చిగురుమామిడి, ఆగస్టు 25: మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో వైద్యశాఖ సిబ్బంది ఆదివారం ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. ఉల్లంపల్లి గ్రామానికి చెందిన జనవేని రోహిత్ (10) అనే బాలుడికి డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లు జిల్లా వైద్యాధికారులు మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రానికి ఆదివారం సమాచారం అందించారు. దీంతో వైద్య సిబ్బంది అప్రమత్తమై ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని అన్ని వార్డులను సందర్శించారు. ఆయా వార్డుల్లో ఉన్న నీటి నిల్వలను తొలగించారు. ఇంటింటా సర్వే చేశారు. వారి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఒకరికి డెంగ్యూ వచ్చిందన్న సమాచారంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

### గ్రామంలో జ్వరాల బారిన ప్రజలు

గ్రామంలో వారం రోజుల నుంచి కొంత మంది తీవ్రమైన జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ దవాఖనాలకు వెళ్లినా ఫలితం లేకుండా పోతుతందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అందరికీ పరీక్షలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉల్లంపల్లి గ్రామానికి చెందిన జనవేని రోహిత్ అనే బాలునికి డెంగ్యూ వచ్చిందని జిల్లా అధికారులు అధార్ కార్డు ప్రకారం తమకు సమాచారం అందించారని ఏఎన్ఎం ధనలక్ష్మి తెలిపారు. అతను ప్రస్తుతం హుస్నాబాద్‌లో ఉంటున్నాడని తెలిపారు. ప్రజలు భయపడాల్సిన పనిలేదని వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ఐఐటీ హైదరాబాద్‌ను సందర్శించిన విద్యార్థులు


హైద్రాబాద్‌లోని ఐఐటీ క్యాంపస్‌లో విద్యార్థులు

రామడుగు, ఆగస్టు 25 : మండల కేంద్రంలోని సరస్వతి హైస్కూల్ పాఠశాల విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా ఆదివారం హైద్రాబాద్‌లోని ఐఐటీని సందర్శించారు. ఈ సందర్భంగా ఐఐటీ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పెద్దిగారి మహేష్ ఐఐటీలోని వివిధ విభాగాలను వివరించారు. ఐఐటీలో జరిగే పరిశోధనల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## యూపీఎస్ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాం

● టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్

జగిత్యాల అర్బన్, ఆగస్టు 25: కేంద్ర ప్రభుత్వం శనివారం కేబినెట్ సమావేశంలో ప్రవేశపెట్టిన భాగస్వామ్య పెన్షన్ పథకం(సీపీఎస్) స్థానంలో, కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ స్కీం(యూపీఎస్)ను అమలు చేయాలనే నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని టీఎస్‌సీపీఎస్ఇయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ అన్నారు. 1970 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వం ఉద్యోగికి ఇచ్చే 50శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యూపీఎస్ అంటే ఏకీకృత పెన్షన్ స్కీం కాదని, యూస్‌లెస్ పెన్షన్ స్కీంగా భావిస్తున్నామన్నారు.

ఆయన వెంట సంఘ బాధ్యులు గంగాధరి మహేష్, సతీష్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, జనార్ధన్, సతీష్ శ్రీనివాస్, మహేష్ విజయ్, రాజేశం, శంకర్, రవి, రాము తదితరులున్నారు.

### పాత పెన్షన్ పునరుద్ధరణే పరిష్కారమార్గం

సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విధానంను తాము అంగీకరించబోమని టీఎస్ యూటీఎఫ్ ఉపా ధ్యాయ సంఘ బాధ్యులు తిరుక్కోవెల శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్ స్పష్టం చేశారు. 25 ఏళ్ల సర్వీసు పూర్తిచేసిన ఉద్యోగులకు 50శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన కుటుంబాలకు 60శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవడం విచారకరం అన్నారు. ఐచ్ఛికం అని పేర్కొనడంలోనే అసలు మోసం దాగుందన్నారు. ఒక్క రూపాయి చెల్లించకుండానే సర్వీసును బట్టి 50శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రాజెక్టుల నీటిమట్టం వివరాలు**

| ప్రాజెక్టు | ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో) | ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో) | పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో) | ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో) |
|---|---|---|---|---|
| శ్రీరాంసాగర్ | 31,202 | 3,822 | 80.5 | 53.620 |
| ఎల్లంపల్లి | 23,091 | 6,719 | 20.175 | 16.967 |
| మిడ్ మానేరు | 7,350 | 6,146 | 27.54 | 18.70 |
| ఎల్ఎండి | 6,248 | 212 | 24.034 | 6.153 |

## ప్రమాదవశాత్తు రైస్‌మిల్ కార్మికుడి మృతి

తిమ్మాపూర్, ఆగస్టు25: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో గల భాస్కర్ రైస్ మిల్లు ప్లాట్ ఫాం పక్కన నిద్రిస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తు వ్యాన్ తగిలి మృతి చెందాడు. ఎల్ఎండి ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం.. అలుగునూర్‌లోని భాస్కర్ రైస్ మిల్లు లో కూలీగా పనిచేస్తున్న బీహార్‌లోని చంపారన్ జిల్లా, సిస్విపట్నంకి చెందిన కిషోర్ రాయ్(39) శనివారం అర్ధరాత్రి రైస్ మిల్లు ప్లాట్ ఫాంపై నిద్రిస్తున్నాడు. సూరజ్ అనేవ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని పార్కింగ్ చేసేందుకు రివర్స్ తీసే క్రమంలో ప్లాట్‌ఫాంపై నిద్రిస్తున్న కిషోర్ రాయ్‌ను ఢీకొన్నాడు. ఈ సంఘటనలో కిషోర్ రాయ్‌కు తీవ్రంగా గాయాలు కావడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ధర్మపురి వద్ద పెరిగిన గోదావరి వరద

ధర్మపురి, ఆగస్టు 25: ధర్మపురి వద్ద గోదావరి నది వరద ఆదివారం పెరిగింది. గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు నిండిపోయిన చెరువులు, కుంటలు, వాగుల ద్వారా ప్రవహిస్తున్న నీరు నదిలో చేరుతోంది. దీనికి తోడుగా కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టులోనికి 6,506 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ప్రాజెక్టు సంబంధిత 3, 1వ నెంబర్ గేట్లు ఎత్తి దిగువ గోదావరి నదిలోకి 3,981 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. సాయంత్రం 5 గంటల వరకు గోదావరి నది నీటి ప్రవాహం వేగంగా కొనసాగుతోంది. దీంతో ప్రస్తుతం గోదావరి నీటి ప్రవాహం పెరిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎగువ వైపు ఉన్న సత్యవతి గుండం నుంచి దిగువ రాయపట్నం వైపు వరద ప్రవాహం వేగంగా కొనసాగుతోంది. ధర్మపురి వద్ద ఉసిరిక వాగు దాటి నీటి ప్రవాహం కొనసాగుతోంది. వాగు దాటి అటు వైపు భక్తులు స్నానాలు చేసేందుకు వెళ్లకుండా వరద ప్రవాహం పెరిగింది. చిన్న గడ్డె నీటిలో మునిగిపోగా, మంచి నీటి బావి నీటిలో మునిగి పోయాయి. మంగళిగడ్డ, సోమవిహార్, మహాలక్ష్మి స్నానఘట్టాలు నీటిలో మునిగి పోయాయి. గోదావరి నదీ తీరాన గల ఆరెపల్లి, దొంతాపూర్, మగ్గిడి, జైనా, రాజారం, దమ్మన్నపేట, ధర్మపురి, తిమ్మాపూర్, బూరు గుపల్లె, రాయపట్నం గ్రామాలకు ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.


ధర్మపురి వద్ద స్నానఘట్టాలు ఆనుకుని ప్రవహిస్తున్న గోదావరి

## చికిత్స పొందుతూ మహిళ మృతి

మానకొండూర్, ఆగస్టు 25 : మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చుక్క లచ్చమ్మ (50)అనే మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లచ్చమ్మ శనివారం తన పశువులకు మేత వేయడానికి గడ్డి వాము దగ్గరికి వెళ్లి దానిపై ఉన్న కవర్‌ను తీస్తుండగా విషపురుగు కాటు వేసింది. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిందని కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సదన్‌కుమార్ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

జమ్మికుంట రూరల్, ఆగస్టు 25: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేక పోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ మల్లేష్, యాజమాని కమల్‌కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

● వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి పత్రలు లేకుండా అక్రమంగా మానేరు ఇసుక తరలిస్తున్న టాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మానకొండూరు మండలం ఊటూరు గ్రామనికి చెందిన టాక్టర్ డ్రైవర్ సింగారపు వేణు ప్రసాద్, ఓనర్ సింగారపు రాజలింగంపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## మంత్రాల పేరుతో మోసం చేసిన వారిపై కేసు

వీణవంక, ఆగస్టు 25: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి శని పట్టిందని శని దోషం పోవాలంటే తమకు తొమ్మిది వేలు ఇవ్వాలని తాయత్తుల పేరిట తమను మోసం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన బాలరాజు, గంధం రాజు, పైత్యం చందులు గ్రామాల్లో తిరుగుతూ తాయత్తులు కడుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. హిమ్మత్‌నగర్‌లో శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి వెళ్లి మీకు దోషం ఉందని శనిదోషం పోవాలంటే పూజలు చేస్తామని లేదంటే ప్రాణాలు పోతాయని బెదిరించి తన వద్ద బలవంతంగా తొమ్మిది వేలు తీసుకున్నారు. మరో ఇద్దరి దగ్గర పదకొండు వేయిలు తీసుకున్నారని ఫిర్యాదు రావడంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# కొండగట్టులో పార్కింగ్ రుసుం వసూలు

**● అంజన్న భక్తులకు కానున్న భారం ● అభిప్రాయాలు తెలుపాలంటున్న దేవస్థానం అధికారులు**

మల్యాల, ఆగస్టు 25: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పరిధిలో కొండపైన వాహన పార్కింగ్ రుసుము వసూలుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. దేవస్థానం కార్యాలయం ముందు గల ఖాళీ స్థలంలో ప్రస్తుతం వాహన పార్కింగ్ చేస్తున్నారు. భక్తుల రద్దీ సమయంలో వాహనాల పార్కింగ్‌కు తీవ్ర అసౌకర్యంగా మారుతోంది. భక్తులు ఇబ్బందులు పడుతుండగా పార్కింగ్ సరిగా లేకపోవడంతో ఘాట్‌రోడ్డు, జేఎన్‌టీయూ మార్గంలో రహదారులపైనే వాహనాలను నిలుపుతున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. దేవస్థానం అధికారులు పార్కింగ్‌కు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయకపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా తాజాగా అధికారులు పార్కింగ్‌కు రుసుము వసూలు చేయాలని నిర్ణయించడం పట్ల భక్తుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వాహన పార్కింగ్‌కు సంబంధించి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో తెలుపకుండానే పార్కింగ్ రుసుము ప్రవేశపెట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆరు చక్రాల వాహనాలైన బస్సు, లారీకి రూ.50. నాలుగు చక్రాల వాహనాలు కారు, జీపు రూ.40, ఆటోకు రూ.30, ద్విచక్రవాహనాలకు రూ.10గా వాహన రుసుమును అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు రుసుము ప్రవేశపెట్టడంపై దేవస్థానం అధికారులు అభిప్రాయ సేకరణకు కలెక్టరేట్ వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద నోటీస్‌లు పెట్టారు. మెజారిటీ ప్రజలు, భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకొని దేవాదాయ కమిషనర్‌కు నివేదిస్తామని ఈవో రామకృష్ణారావు తెలిపారు. కొండపై భక్తులకు వసతి తదితర కనీస వసతులు కల్పించకుండా ఆదాయం పెంచుకొనేందుకు పార్కింగ్ రుసుములు పెట్టడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.


కొండపైన భక్తులు నిలిపిన వాహనాలు

## తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25: తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కేశపూర్‌లో చోటు చేసుకుంది. కేశపూర్ గ్రామానికి చెందిన లక్కం రాకేష్(16) అనే యువకుడు ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రాకేష్ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రాకేష్ కొన్ని రోజులుగా కళాశాలకు వెళ్లకుండా చెడు తిరుగుళ్లు తిరుగుతున్నాడు. తండ్రి గల్ఫ్ వెళ్లి కష్టపడుతుంటే రాకేష్ చదువుకోకుండా తిరగడంతో తల్లి మందలించింది. దీంతో మనస్థాపానికి లోనై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి హుటాహుటిన మెట్‌పల్లి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. తల్లి గంగాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

కథలాపూర్, ఆగస్టు 25 : కొంతకాలంగా మతిస్థిమితం లేక తిరుగుతున్న మారెల్లి భాస్కర్ (30) అనే యువకుడు శుక్రవారం క్రిమిసంహార మందు తాగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఎస్సై నవీన్ కథనం ప్రకారం... భాస్కర్ అనే యువకుడు కొన్నేళ్లుగా మతిస్థిమితం లేక తిరుగుతున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. భాస్కరే స్వయంగా అంబులెన్స్‌కు ఫోన్‌చేసి చెప్పగా కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ భాస్కర్ మృతి చెందాడు. మేనమామ నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

కమాన్‌పూర్, ఆగస్టు 25 : మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ కుమార్(36) అనే యువకుడు మద్యానికి బానిసై ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, చికిత్స పొందుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గత 20 రోజుల క్రితం కొయ్యడ కుమార్ మద్యం తాగి వచ్చి ఇంట్లో భార్య రజితతో గొడవపడటంతో పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు 108 ద్వారా పెద్దపల్లికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆదివారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తంగళ్లపల్లి, ఆగస్టు 25: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన కూరగాయల విక్రయదారుడు తంగళ్లపల్లి మండలం మండెపల్లి గ్రామం కేసీఆర్‌నగర్‌కు చెందిన గోవింద్ సదానందం(38) చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కేసీఆర్ నగర్‌కు చెందిన సదానందం గతంలో పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తున్న క్రమంలో అనారోగ్యానికి గురయ్యాడు. సుమారు మూడు లక్షల రూపాయల అప్పు చేసి చికిత్స చేయించారు.

అప్పటి నుంచి సిరిసిల్ల రైతు బజారులో కూరగాయలు విక్రయిస్తూ మద్యానికి బానిసయ్యాడు. మద్యం సేవించి వచ్చిన సదానందంను భార్య నిలదీయడంతో శనివారం పురుగుల మందు తాగాడు. కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిన ట్లు మృతుడి భార్య తెలిపింది. మృతుడికి భార్య భాగ్య, కుతురు, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని యువకుడి మృతి

**● పొత్కపల్లి, బిజిగిని షరీఫ్ రైల్వే లైన్ల మధ్య మృతదేహం లభ్యం**

ఓదెల, ఆగస్టు 25 : మండలంలోని పొత్కపల్లి, బిజిగిరి షరీఫ్ రైల్వే లైన్ల మధ్య ఉన్న 315/36-38 కి.మీ. స్తంభాల వద్ద ఆదివారం గుర్తు తెలియని యువకుడు (35-40ఏళ్లు) రైల్వే పట్టాల మధ్య మృతిచెంది ఉన్నాడు. ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ఇతర కారణాలవల్ల మృతిచెంది ఉండవచ్చని జీఆర్‌పి అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇతని ఒంటిపై పూల నలుపు రంగు చొక్కా, స్కైబ్లూ జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడు. అలాగే మృతుని కుడి చేతిపై ఐలవ్‌యు అనే పచ్చబొట్టు ఉంది. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. హత్యనా? లేక ఆత్మహత్య అనే విషయం జీఆర్‌పి అధికారుల విచారణ అనంతరం బయటపడే అవకాశాలు ఉన్నాయి. మంచిర్యాల రైల్వే ఎస్సై సుధాకర్ ఆదేశం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జి.ఆర్.పి.హెడ్‌కానిస్టేబుల్ సంపత్ తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే ఫోన్ నెం. 8712658596కు సమాచారం అందించాలని హెడ్‌కానిస్టేబుల్ కోరారు.

# బీసీ కులగణన తర్వాతే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి

**● 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు**

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 25: అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి బీసీ కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం బీసీ భవనంలో బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్శ హన్మండ్లు మాట్లాడారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ కుల గణను చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీపీ మండల్ కమీషన్ చేసిన సిఫారస్, కృషితోనే విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు రిజర్వేషన్లు వచ్చాయని అన్నారు. జనాభ ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లను 27 శాతం నుండి 60 శాతంకు పెంచాల్సి ఉండగా పాలకులు 18 శాతంకు తగ్గించారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లేరేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో బీసీల కులగణన చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. బీసీ కుల గణన చేపట్టకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ కుల గణన చేసి బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ప్రకటిస్తే మరోపక్క ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందన్నారు. బీసీ కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం వెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్లు అందినప్పుడే బీపీ మండల్‌కు అసలైన నివాళి దక్కుతుందన్నారు. బీపీ మండల్ స్పూర్తితో పోరాటాలకు బీసీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్‌యాదవ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడుక కమలాకర్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్, నాయకులు కందుకూరి రామాగౌడ్, ప్రసాద్, శ్రీకాంత్, విజయ్, శ్రీనివాస్, రాజు, కైలాష్, గణేష్ పాల్గొన్నారు.


కేక్‌కట్ చేస్తున్న రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు

# వాలీబాల్ జాతీయ క్రీడాకారులను గౌరవించుకోవాలి

**● ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుకిషన్‌రావు**

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 25 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జాతీయ వాలీబాల్ క్రీడాకారులను జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించుకొని గౌరవించుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎన్నికల అధికారి సిహెచ్ వేణుకిషన్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం మినీ స్టేడియం ఆవరణలో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి చింతకింది శ్యాంకుమార్ అధ్యక్షతన జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. 2020 నుంచి 2024 వరకు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లా, ఉమ్మడి జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లపై సహాయ కార్యదర్శి శ్యాంకుమార్ నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఎన్నికల అధికారి వేణుకిషన్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. సభ్యులు జిల్లా అసోసియేషన్ కార్యవర్గంను ఏకగ్రీవరంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చెన్నమనేని శ్రీకుమార్, ఉపాధ్యక్షులుగా డి లక్ష్మీనారాయణ, వై ప్రసాద్‌రావు, చింతకింది శ్యాంకుమార్, యెల్లండి వేణు, జీ మహేష్, ఎండీ రఫీ, కోల శ్రీనివాస్, జె వెంకటేశ్వర్‌రావు, సంపస్వామి, ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా రాందాస్, కోశాధికారిగా కోడం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా పీ రాంచంద్రంగౌడ్, సాన బాబు, సిహెచ్ రాజశేఖర్, మాదాసు లక్ష్మణ్, షేక్ గౌస్, జె అజిత్‌రావు, బాపురెడ్డి, బోయిని రవి, ఏ మాధవరెడ్డి, ఎస్ కార్తిక్, కార్యవర్గ సభ్యులుగా అనిల్ గౌడ్, ప్రభాకర్, శ్రీనివాస్, బాలేష్, దేవయ్య, వేణు, లతీఫ్, స్వామి, అజీమ్, రామస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేణుకిషన్ మాట్లాడుతూ వాలీబాల్ అసోసియేషన్ ఒక కుటుంబంలా కలసి కట్టుగా వాలీబాల్ క్రీడాభివృద్ధికి కృషి చేయాలన్నారు. 15 సంవత్సరాల కాలంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఎంపిక కావడంలో ప్రతి ఒక్కరి కృషి ఉందన్నారు. అనంతరం నూతన కార్యవర్గంను ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేన్ నాయకులు, సభ్యులు సన్మానించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గం సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు, ఎన్నికల అధికారి, అబ్జర్వర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికల అబ్జర్వర్ ఎన్ శ్రీధర్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, దేవత ప్రభాకర్, గుడ్ల రవి, కోచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వేణుకిషన్‌రావు


సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

## అదుపు తప్పి కారు బోల్తా

**● తప్పిన ప్రమాదం**


తాటిపల్లి- చల్‌గల్ శివారులో అదుపుతప్పి బోల్తాపడిన కారు

జగిత్యాలరూరల్, ఆగస్టు 25: జగిత్యాల రూరల్ మండలంలోని చల్‌గల్-తాటిపల్లి శివారులో జగిత్యాల నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఆదివారం కారు అదుపు తప్పి బోల్తాపడింది. నిజామాబాద్ జిల్లా మోతె గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు జగిత్యాల మీదుగా మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో చల్‌గల్-తాటిపల్లి శివారులో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో కారు పడి ఉంటే ప్రాణ నష్టం జరిగేదని స్థానికులు తెలిపారు. వీరిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

కొడిమ్యాల, ఆగస్టు 25: మండలంలోని నల్లగొండ గ్రామంలోని తన మనుమరాలి ఇంట్లో నివాసం ఉంటున్న కాసర్ల లస్మవ్వ(75)ఆదివారం జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. గొల్లపల్లి మండలం గుట్టలపల్లికి గ్రామానికి చెందిన కాసర్ల లస్మవ్వ, ఆమె మనుమడు కాసర్ల సురేష్ నల్లగొండలోని లెంకల యమున ఇంట్లో నివసిస్తున్నారు. యమున సోదరుడు సురేష్‌ను ఏదో ఒక పని చేసుకోవాలని, ఖాళీగా ఉండకూడదని అనటంతో ఆ విషయాన్ని మనస్సులో పెట్టుకొని యమున నానమ్మ అయిన లస్మవ్వను మనుమడు సురేష్ కర్రతో కొట్టాడు. దీంతో వృద్ధురాలి చేతికి, తలకు గాయాలయ్యాయి. వృద్ధురాలిని చికిత్స నిమిత్తం జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలి మనుమరాలు యమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# యమ ధర్మరాజు ఆలయంలో భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి, ఆగస్టు 25: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ యమ ధర్మరాజు ఆలయంలో ఆదివారం స్వామి వారలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భరణి నక్షత్రం సందర్భంగా ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు నేరెళ్ల సంతోష్‌కుమార్, ఒద్దిపర్తి కళ్యాణ్ స్వామి వారికి రుద్రాభిషేకం, ఆయుష్యసూక్తం, యమసూక్త పూర్వక అభిషేకం, నిర్వహించారు. రాత్రి వరకు భక్తులు గండ దీపంలో నూనె పోసి స్వామివారలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు. భరణి నక్షత్రం పురస్కరించుకుని యమధర్మరాజు ఆలయం వద్ద ఆదివారం నిర్వహించిన అభిషేకం, ఆయుష్య హోమం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శనం చేసుకున్నారు. అనంతరం లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శనం చేసుకున్నారు.

● ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం భక్తుడు సమర్పించిన రెండు 400 లీటర్ల కెపాసిటీ గల వాటర్ కూలర్స్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, కౌన్సిలర్ జక్కు. పద్మ-రవీందర్ పాల్గొన్నారు.


యమ ధర్మరాజు ఆలయంలో పూజలు

## 'ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి'

**మత్స్యకార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్**

సుభాష్‌నగర్, ఆగస్టు 25: ముదిరాజ్‌లను బీసీ-డి నుంచి బీసీ-ఏలో చేర్చాలని కరీంనగర్ జిల్లా మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్య క్షుడు ఉస్తేం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మికులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మత్స్య కార్మికులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. మత్స్య కార్మికులకు సొసైటీల ద్వారా ఒక్కొక్కరికి రూ.25లక్షల గ్రూపు ఇన్సూరెన్సు ప్రకటించాలని, మత్స్య కార్మికల పిల్లలకు ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. మత్స్య కార్మికులకు ఎలాంటి శిస్తు లేకుండా సొసైటీని ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన మత్స్య కార్మికులకు నెలకు రూ.5వేలు పింఛన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భూమా సంపత్, ప్రధాన కార్యదర్శి నెల్లి శంకర్, ఉపాధ్యక్షులు పెసరి శ్రీనివాస్, గుడెల్ల మల్లేశ్, కుంచం శ్రీనివాస్, చొక్క లక్ష్మయ్య, పిల్లి స్వామి, కరీంనగర్ పట్టణ అధ్యక్షురాలు తునికి వనజ పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ భూములను కాపాడాలి'

సుభాష్‌నగర్, ఆగస్టు 25: రాష్ట్రంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడడం కోసం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ కమిటీ ఏర్పాటు చేసి, కబ్జాకు గురైన భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో బడా వ్యాపారులు, సినీ పరిశ్రమకు సంబంధించినవారు, బీఆర్ఎస్ నాయకులు విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచి పెట్టాలని కోరారు. హైదరాబాద్ తరహాలో కరీంనగర్‌లో కూడా హైడ్రా లాంటిది ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

## ఆస్తి పంపకాల కోసం అంత్యక్రియలు ఆలస్యం

గంగాధర, ఆగస్టు 25: ఆస్తి కేటాయింపుల కారణంగా గంగాధర మండలం ఆచంపల్లికి చెందిన నరేందర్‌రెడ్డి(26) మృతదేహానికి దహన సంస్కారాలు రెండు రోజులు ఆలస్యంగా నిర్వహించారు. నరేందర్‌రెడ్డి ఈ నెల 2న కుటుంబ సమస్యలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ తర లించి చికిత్స అందించగా పరిస్థితి విషమించి శనివారం మృతిచెం దాడు. మృతుడి 8నెలల కూతురు, భార్యకు ఆధారం చూపాలని వారి బంధువులు పట్టుబట్టారు. పంచాయతీ ఎటూ తేలకపోవడంతో శనివారం పోస్టుమార్టంకు తీసుకెళ్లిన నరేందర్‌రెడ్డి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫ్రీజర్‌లో పెట్టారు. ఇరు కుటుంబ సభ్యుల ఒప్పందం కుదరగా ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి ఆచంపల్లిలో దహన సంస్కారాలు నిర్వహించారు.

## మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుల నియామకం



నియామక పత్రాలను అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ భూమయ్య

కరీంనగర్ అర్బన్, ఆగస్టు 25 : కరీంనగర్ పరిధిలోని కోతిరాంపూర్ 9వ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అల్లం కనక లక్ష్మిని, 10వ డివిజన్ అధ్యక్షురాలిగా బూర్ల అంజలిలను నియమిస్తూ ఆదివారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి జారీచేసిన నియామక పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన పలువురు మహిళా నాయకుల సమక్షంలో మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పడిశెట్టి భూమయ్య, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని చంద్రయ్య గౌడ్ అందజేశారు. నియామకానికి సహకరించిన జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి నూతనంగా నియమితులైన మహిళా నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల పూర్తి విశ్వాసం, విధేయత చూపుతానని తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకలు



బాలభవన్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 25: స్థానిక అంబేద్కర్ స్టేడియంలోని బాలభవన్‌లో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు పాటలు, నృత్యాలు, కోలాటం, ఉట్టి వేడుకలతో సందడి చేశారు. కార్యక్రమంలో బాలభవన్ సూపరింటెండెంట్ కట్ట మంజులాదేవి, వివిధ అంశాల శిక్షకులు కృష్ణకుమార్, సూర్యశ్రీ, సంగెం రాధాకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

●నగరంలోని మెహర్‌నగర్ విద్యావాలి పాఠశాలలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. వేడుకలను చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశరావు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. చిన్నారులు గోపిక, కృష్ణుల వేష ధారణలు, ఆటపాటలు, నృత్యాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి.ప్రశాంత్ పాల్గొన్నారు.

## 'పల్లె వెలుగు'కు మోక్షమెప్పుడో?

### -సాంబయ్యపల్లి, చేగుర్తి గ్రామాలకు బస్సులు కరువు

కరీంనగర్ రూరల్, ఆగస్టు 25: కరీంనగర్ మండలంలోని పలు గ్రామాలకు పల్లె వెలుగు బస్సులు రాక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కరీంనగర్ నుంచి వల్లంపహాడ్, నగునూర్, జూబ్లీనగర్, చామనపల్లి, చెర్లబూత్కూర్ నుంచి ప్రధాన రహదారి మొగ్దుంపూర్ మీదుగా దుర్శేడ్, బొమ్మకల్ స్టేజి నుంచి కరీంనగర్‌కు చేరుకునేది. అలాగే కరీంనగర్ నుంచి మొగ్దుంపూర్ వయా నారాయణరావుపల్లెకు, సాంబయ్యపల్లికి బస్సులు నడిచేవి. చేగుర్తి గ్రామానికి ఒక బస్సు నడిచేది. కానీ ఇప్పుడు ఆయా మార్గాల్లో పల్లె వెలుగులు కనుమరుగయ్యాయి. కరీంనగర్ మండలంలో పలు గ్రామాలను కలుపుకుంటూ పల్లె వెలుగు, సిటీ బస్సులు నడపాలని పలు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చెరువుల ఆక్రమణపై సమాచారం ఇవ్వండి

ఇల్లందకుంట, ఆగస్టు 25: ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాల్లో చెరువుల ఆక్రమణపై అధికారులకు సమాచారం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని, చెరువుల ఆక్రమణపై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. చెరువుల పరిరక్షణకు జరుగుతున్న కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సూచించారు. చెరువుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేస్తున్న పద్మశాలి మండల నాయకులు

గన్నేరువరం, ఆగస్టు 25: మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన గుంటుక సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25కిలోల బియ్యం, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు గుంటుక లింగయ్య ప్రధానకార్యదర్శి బూర శ్రీనివాస్, వొడ్నాల నర్సయ్య, తిరుపతి, సదానందం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వల ప్రాజెక్టుపై బీజేపీ నాయకుల దొంగ దీక్ష

### -బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు



మాట్లాడుతున్న జీవీ రామకృష్ణారావు

మానకొండూర్, ఆగస్టు 25 : శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టుపై బీజేపీ నాయకులు దొంగ దీక్ష చేయడం మానుకొని కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్‌తో నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు డిమాండ్ చేశారు. మానకొండూర్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీణవంకలో రైతుల మెప్పు కోసం కల్వల ప్రాజెక్టు నిర్మాణం కోసం బీజేపీ నాయకులు దొంగ దీక్షలు చేయడం సిగ్గు చేటన్నారు. గతంలో కురిసిన వర్షాలకు కొట్టుకపోయిన విషయం తెలిసిన ఎంపీ బండి సంజయ్ నిధులు మంజూరు చేయించడంలో పూర్తిగా విఫలం అయ్యాడని విమర్శించారు. వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కొట్టుకుపోయిన ప్రాజెక్టును సందర్శించి రీ డిజైన్ సర్వే చేయడానికి రూ.15లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ప్రాజెక్టు నిర్మాణానికి రూ.70కోట్ల నిధుల మంజూరుకు అప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని రామకృష్ణారావు తెలిపారు. గతంలో నిధులు మంజూరు చేయించలేని బండి ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి 9నెలలు కావస్తున్నా రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణలో రైతు రుణమాఫీ కేవలం 40శాతం మాత్రమే అయిందని అది పూర్తి స్థాయిలో మాఫీ అయ్యేంత వరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమాలు చేపడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, శంకరపట్నం మండల అధ్యక్షులు గంట మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ అమీరుల్లాఖాన్, నాయకులు కొట్టె రఘు, కొత్తకొండ నాగరాజు, పిండి సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్‌కు ఘన నివాళి





కరీంనగర్, ఇల్లందకుంట మండల కేంద్రంలో బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

గణేశ్‌నగర్, ఆగస్టు25: బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బీపీ మండల్ 106 వ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ఓబీసీలు విద్య, ఉద్యోగాల్లో అనుభవిస్తున్న 27 శాతం రిజర్వేషన్లు బీపీ మండల్ చేసిన సిఫార్సు వలన అని తెలిపారు. వెనుకబడిన తరగతుల స్ఫూర్తి ప్రదాత బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని కొనియాడారు. బీసీ లు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి ముఖ్యమంత్రి పదవిని వదులుకున్న బీసీ పక్షపాతి అని తెలిపారు. రెండవ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడిగా బీసీలకు 27శాతం రిజర్వేషన్లు సాధించిన గొప్ప మానవతావాది అని తెలిపారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ జన గణన చేసినప్పుడే ఆ మహనీయునికి నిజమైన నివాళి అర్పించనట్లు అవుతుందన్నారు. బీపీ మండల్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, గాజె ప్రజ్యోత్, దుప్పటపల్లి మురళి, బియ్యని తిరుపతి, రమేశ్, బండారి మల్లయ్య, నలివెల్ రవి తదితరులు పాల్గొన్నారు.

●బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఆవారులత పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో ఆదివారం ఘనంగా బీపీ మండల్ జయంతిని నిర్వహించారు. అనంతరం తెలంగాణ చౌక్‌లో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జి.ఎస్ ఆనంద్ హాజరై మాట్లాడుతూ బహుజనల పితామహుడు, బడుగు బలహీన వర్గాలకు కోసం పోరాటం చేసిన మహా మేధావి అని కొనియాడారు. బీసీల కోసం రిజర్వేషన్ పోరాటంలో ముందుండి నడిపించిన మహానుభావుడని అన్నారు. బీసీల కోసం అలుపెరగని పోరాట యోధుడని ఆమె కొనియాడారు. ఇలాంటి జయంతి జరుపుకోవడం బీసీ కుల సంఘాలకు ఒక గర్వంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో డి సరోజన, బి చంద్రకళ. జి సంధ్య, పూల మల్లికార్జున్, నారాయణ. సరిత. మంజుల, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

●**హుజూరాబాద్:** హుజూరాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో బీపీ మండల్ జయంతి వేడుకలను ఆదివారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

●**ఇల్లందకుంట:** బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీసీ మండల్ 106వ జయంతి వేడుకలను ఆ సంఘం మండలాధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల స్ఫూర్తి ప్రదాత బిందేశ్వర్ ప్రసాద్ బీసీలు విద్య, ఉద్యోగంలో అనుభవిస్తున్న రిజర్వేషన్ బీపీ ఘనత అన్నారు. బీసీలు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి ముఖ్యమంత్రి పదవిని వదులుకున్న బీసీ పక్షపాతి బిందేశ్వర్ ప్రసాద్ అని పేర్కొన్నారు. బీపీ మండల్ జయంతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో రాజేందర్, రాజు, మధు, వినయ్, దేవేందర్, మల్లయ్య, తిరుపతి, శ్రీనివాస్, శంకర్, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, సురేందర్ పాల్గొన్నారు.

## రెండు పంపుల ద్వారా మిడ్‌మానేరుకు నీరు

రామడుగు, ఆగస్టు 25: మండలంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్ నుంచి శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు జలాశ యానికి నీటి విడుదల కొనసాగుతోంది. ఆదివారం రెండు పంపుల ద్వారా 6,300 క్యూసెక్కుల నీటిని ఎస్ఆర్ఆర్ డ్యామ్‌కు తరలించారు. ఇప్పటి వరకు గాయత్రి పంప్‌హౌస్ నుంచి రాజరాజేశ్వర జలాశయానికి 19.1 టీఎంసీల నీటిని తరలించి నట్లు అధికారులు తెలిపారు.

## కరీంనగర్‌లో 'కాడ్రా' ఏర్పాటు చేయాలి

కరీంనగర్ అర్బన్, ఆగస్టు 25: హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా'లాగా కరీంనగర్‌లో ఒక ప్రత్యేక వ్యవస్థ(కాడ్రా) ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులను కోరుతామని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్‌లో ప్రభుత్వ ప్రైవేటు భూముల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. కరీంనగర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో గత బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల ప్రభుత్వ, పేదల భూములు యథేచ్ఛగా కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. భూ కబ్జాదారులు, అక్రమ కట్టడాల నిర్మాణదారులు, ఇందుకు సహకరించిన ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకునేలా చేస్తామని రాజేందర్‌రావు పేర్కొన్నారు.

# 'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

భగత్‌నగర్, ఆగస్టు 25: హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జోన్ ఇన్‌చార్జి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా విశ్వాసం కోల్పోయాయని ఆయన అన్నారు. ఆదివారం నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి బీఆర్ఎస్ బంగారు తెలంగాణ, నేటి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యాయన్నారు. దేశం కోసం పనిచేసే ఏకైకపార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బీజేపీకి గుర్తింపు ఉందన్నారు. పోలింగ్ బూత్ స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృంగా చేపట్టాలన్నారు. సభ్యత్వ నమోదుతో పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తా మని ప్రజలను రైతులను మోసం చేసిందన్నారు. రేకుర్తిలోని మహా లక్ష్మి గార్డెన్స్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, మాజీ మేయర్ డి శంకర్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాడ వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కొరటాల శివ రామయ్య, నాగేశ్వర్ రెడ్డి, గుగ్గిల్లపు రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ, బోయినపల్లి ప్రవీణ్‌రావు, జాడిబాల్‌రెడ్డి, కన్న కృష్ణ, కార్పొరేటర్లు బండసుమ, చొప్పరి జయశ్రీ, కొలగాని శ్రీనివాస్,పవన్, శ్రీనివాస్, జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



రాజేశంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర, ఆగస్టు 25: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం గంగాధర మండలానికి చెందిన 311 మంది లబ్ధిదారులకు మంజూరైన 63.39 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గంగాధర ప్రజా కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ పతకాన్ని పేదవర్గాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ నిధి అండగా నిలుస్తుందన్నారు. పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మనోహర్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు రామిడి రాజిరెడ్డి,బాపురెడ్డి, అట్ల రాజిరెడ్డి, రాజేశం, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం

రామడుగు : మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో బుడగజంగాల కుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన టేకు రాజేశంను ఆదివారం గంగాధర క్యాంపు కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల సంఘాల నాయకులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకటరాంరెడ్డి, మహేందర్, రాజారాం, తిరుపతి, అంజయ్య, శ్రీనివాస్, కల్యాణ్, తిరుపతి, వెంకటేష్, కనుకయ్య, రాజశేఖర్, అంజయ్య, రాజు, అనిల్ తదితరులు ఉన్నారు.

## ఎలబోతారంలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

సైదాపూర్, ఆగస్టు 25: సైదాపూర్ మండలంలోని ఎలబోతారం గ్రామంలో ఓవర్‌లోడ్ వలన విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా ఆదివారం నూతనంగా మూడు 25కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఏఈ అంజనేయులు తెలిపారు. వినియోగదారులు మీటర్ కనెక్షన్లు తీసుకొని విద్యుత్ వాడుకొని సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది రామచంద్రం, అమర్‌నాథ్, శ్రీనివాస్, దేవరాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో హైడ్రా ఏర్పాటు చేయాలి

జమ్మికుంట, ఆగస్టు 25: జమ్మికుంట పట్టణంలో హైడ్రా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక-శివకుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం జమ్మికుంటలో వారు మాట్లాడుతూ పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో గత బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయాల ప్రభుత్వ భూములు కబ్జాకు గురి అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి, మంత్రులను కోరుతామన్నారు. ఒకసారి హైడ్రా రంగంలోకి దిగితే కబ్జా కోరుల గుండెల్లో గుబులు మొదలు అవుతుందని, మరోసారి ఆక్రమణలకు పాల్పడరని తెలిపారు.

# బదిలీపై వెళ్లిన అధికారులకు సన్మానం



పంచాయతీ కార్యదర్శిని సన్మానిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

జమ్మికుంట రూరల్, ఆగస్టు 25: జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ బదిలీపై ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి వెళ్లారు. ఆదివారం పంచాయతీ కార్యాలయంలో ఆత్మీయ బదిలీ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ పాలక వర్గం, సిబ్బంది, గ్రామస్థులు శాల్వలతో ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో అందరితో మమేకమై కుటుంబంలో ఒక సభ్యుడిగా మెదులుతూ గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశాడని తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వజ్జపల్లి ఆగయ్య, గుండెకారి రాము, మీసాల శంకర్, ఆరెపల్లి స్వరూప, గుండెకారి సరోజనపాల్గొన్నారు.

### రుక్మాపూర్‌లో...

**చొప్పదండి :** మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో పనిచేసి బదిలీ అయిన గ్రామ కార్యదర్శి మహితాబ్, ఏఈఓ ప్రసన్న కుమార్, ఏఎన్ఎం లక్ష్మీని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కర్రె శ్రీనివాస్, చిలుక లింగయ్య ,మాజీ ఎంపీటీసి ముద్దాసాని రంగన్న, ఉప సర్పంచ్ చిరంజీవి, దొంతిసారపు సంపత్, నెరుమట్ల మోహన్, తాటికొండ రవి సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సన్మానం చేసిన గ్రామస్థులు

## బాస్కెట్‌బాల్ పోటీలకు పారమిత విద్యార్థిని ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, ఆగస్టు 25: మహబూబ్‌నగర్‌లో ఈనెల 25, 26 తేదీల్లో నిర్వహించనున్న ఐదవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలకు కరీంనగర్ పారమితకు చెందిన ఎస్.అశ్విక ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతరావు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అశ్వికను పాఠశాల చైర్మన్, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ప్రధాని మన్‌కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ నాయకులు

భగత్‌నగర్, ఆగస్టు 25: దేశ ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీ బాత్‌కార్యక్రమాన్ని 59వ డివిస్‌లో 164 బూత్ అధ్యక్షురాలు దయ్యాల వరలక్ష్మి ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి, ఎడమ సత్యనారాయణరెడ్డి, రెడ్డెడ్డి శ్రీనివాస్, మామిడి చైతన్య, పబ్బల్ల అంజనేయులు, దయ్యాల కరుణాకర్, ఒళ్ళెం సంజీవ్‌కుమార్, దయ్యాల అశోక్‌కుమార్, మామిడి రమేష్, డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

కరీంనగర్ రూరల్, ఆగష్టు25: కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలో 2008-09 సంవత్సరం జిల్లా పరిషత్ స్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆనాడు చదువు నేర్పిన ఉపాధ్యాయులైన చొక్కారెడ్డి, ముకుందం, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, మునీర్‌ఖాన్, మమతారెడ్డి, సునీత, మధుసూధన్ శర్మలను శాలువాలతో సత్కరించారు. చిన్ననాటి జ్ఞాపకాలను, స్కూల్‌లో చేసిన చిలిపి పనులను ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ తోటి విద్యార్థులతో ఆట పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూరాబాద్, ఆగస్టు 25: హుజూరాబాద్ పట్టణంలో 1993-94 బ్యాచ్ మా నలంద హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో సునీల్, రాజేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రమణారెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాను రాష్ట్రమంతటా విస్తరించాలి

ఇల్లందకుంట, ఆగస్టు 25: హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న హైడ్రా కార్యకలాపాలను రాష్ట్రమంతటా విస్తరించాలని జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ బండి మల్లేష్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో చెరువులు కబ్జాలకు గురవుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రాను రాష్ట్రమంతటా ఏర్పాటు చేసి కబ్జాలకు గురైన చెరువులు, భూములను కాపాడాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

మానకొండూర్, ఆగస్టు 25 : మానకొండూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 పదవతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు బాలరాజు అనారోగ్యంతో గతంలో మృతి చెందగా కుటుంబానికి అండగా నిలిచారు. బాలరాజు కుమార్తె లక్ష్మీ వివాహానికి పూర్వ విద్యార్థులు రూ. 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రామంచ కిషన్, ఉండింటి సంసోన్, పెంచాల వేణు, దాసరి కొమురయ్య, దొగ్గలి శ్రీనివాస్, ఎడెల్లి రాజేందర్ ఉన్నారు.

## హోమంతో లోక కల్యాణం

శంకరపట్నం, ఆగస్టు25: లోక కల్యాణం కొరకే శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్నట్లు వేదపండితులు వెంకటేశ్వరాచార్యులు తెలిపారు. ఆదివారం కేశవపట్నం శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో గణపతి, ఆదిత్యాది, నవగ్రహ, వాస్తు హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గీతాపారాయణం, రాత్రి భజనలు చేశారు. కార్యక్రమంలో రామస్వామి, శ్రీనివాస్, ప్రభాకర్, ఓంకారం, రాజయ్య, బాబన్న, రాజమల్లు, సత్యనారాయణ, కోటి, శ్రీనివాస్, వాసు, చంద్రగుప్త తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు సన్మానం

శంకరపట్నం, ఆగస్టు 25: కళారవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ హుజూరాబాద్ 24వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన కళాకారులను శంకరపట్నం మండలంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో విష్ణుదాస్ గోపాల్‌రావు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కళాకారులకు మెమెంటోలు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండలాధ్యక్షుడు బసవయ్య, సమ్మిరెడ్డి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉట్టి కొట్టే కార్యక్రమానికి తరలి రావాలి

జమ్మికుంట, ఆగస్టు 25: జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సోమవారం సాయంత్రం 4గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమానికి అందరు తరలి వచ్చి విజయవంతం చేయాలని యాదవ విద్యా వంతుల జిల్లా అధ్యక్షులు అబ్బరవేన రాజుయాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గిరవేణ శ్రీనివాస్, గడ్డి రాములు, కురమ సంఘం నాయకులు నీల కుమార్, గెల్లు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.